బాధితులకు మాజీ ఎమ్మెల్యే ఆల పరామర్శ

కార్యకర్తను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), ఫిబ్రవరి 4 : చిన్నచింతకుంట మండలం పెద్ద వడ్డేమాన్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మహేందర్ ప్రమాదవశాత్తు చేతికి గాయమై చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆదివారం బాధితుని ఇంటికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అలాగే అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బోయ గోపాల్ మనుమరాలు చిన్నారి అనారోగ్యంతో బాధపడుతున్న సందర్భంగా చిన్నారి అరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కోట రాము, సీనియర్ నాయకులు కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలను సాధించాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్

డీఈవో రవీందర్‌ను సన్మానిస్తున్న సభ్యులు

పాలమూరు, ఫిబ్రవరి 4 : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని డీఈవో రవీందర్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పారడైస్ ప్యాలెస్‌లో డ్రీమ్ ఫోర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పదో తరగతి విద్యార్థులకు ఐఐటీ, నీట్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ విద్యార్థులకు ఒత్తిడికి గురికాకుండా బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాల్సిన అవసరమున్నదన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ డీఈవో విజయ్‌కుమార్, డ్రీమ్ ఫోర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు టీఎన్ శ్రీధర్, ఏపీజే అబ్దుల్ కలాం సైన్స్ ల్యాబ్ అధ్యక్షుడు జనార్దన్, పిల్లలమర్రి ఇంగ్లిష్ అకాడమీ డైరెక్టర్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

నారాయణపేట రూరల్, ఫిబ్రవరి 4 : జిల్లా కేంద్రంలోని ఆదర్శ ఉన్నత పాఠశాలలో 2000-2001 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఆదర్శ బీఈడీ కళాశాలలో నిర్వహించారు. 20ఏండ్ల తర్వాత అందరూ ఒకే చోట కలుసుకోవడంతో పండుగ వాతావరణం నెలకొన్నది. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి ఉపాధ్యాయులు జనార్దన్, సత్యనారాయణ, శశిధర్, శ్రీనివాస్, సక్సేనా, భానుమతి, శ్రీలత, శశికళను సన్మానించారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 4 : ప్రతిఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని టీఎన్‌జీవోఎస్ జిల్లా అధ్యక్షుడు రాజీవ్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవోఎస్ భవనంలో ఎంకే దవాఖాన ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు, పెన్షనర్లు పలువురు ఈ శిబిరానికి చేరుకొని వైద్య పరీక్షలు పొందారు. సంపూర్ణ ఆరోగ్యంతోనే నిండు జీవితం ప్రతిఒక్కరి సొంతం అవుతుందని తెలిపారు. వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకుగానూ ఎంకే దవాఖాన యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సం ఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రానాయ క్, నాయకులు జగపతిరావు, బాలకృష్ణ, బాలయ్య, వెంకట్‌స్వామి, బురానొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి

మహబూబ్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 4 : సాగునీటిని అందించి రైతులను ఆదుకోవాల్సిన అవసరమున్నదని పలువురు వక్తలు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో కార్యాలయంలో పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. సాగునీటి కోసం ఇంజినీర్లతో కమిటీ వేయాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ కన్వీనర్ తిమ్మప్ప, కో కన్వీనర్ వెంకటేశ్వర్లు, సీపీఐ పరమేశ్వర్, కిల్లె గోపా ల్, సాయిబాబా, వెంకన్న, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో లక్ష పుష్పార్చన

దేవరకద్ర, ఫిబ్రవరి 4 : మండల కేంద్రంలోని లక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయంలో ఆదివారం భక్తులు భక్తిశ్రద్ధలతో లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ వంశపర్య ధర్మాకర్త కృష్ణచారి, అర్చకులు సంజీవ చారి, శ్రీనివాసచారి, ప్రణేశ్‌చారి పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

నవాబ్‌పేట, ఫిబ్రవరి 4 : మండలంలోని యన్మన్‌గండ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని మదిర తూక్యతండాలో నిర్మిస్తున్న హనుమాన్ ఆలయ నిర్మాణానికి శ్యామగడ్డతండాకు చెందిన లక్ష్మణ్‌నాయక్ ఆదివారం రూ.25వేల విరాళాన్ని ఆలయ కమిటీ చైర్మన్ రాంచందర్‌నాయక్‌కు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కిషన్‌నాయక్, సంతోష్‌నాయక్ పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ దేవస్థానము / గ్రా॥ పోలేపల్లి, మం॥ దుద్యాల, జిల్లా వికారాబాద్

బహిరంగ వేలము ప్రకటన, తేది: 06-02-2024 మంగళ వారము

లేఖ నం.9/Y.L.T/2024

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, బ్రహ్మోత్సవాల సందర్భంగా మరియు ఒక సం॥ టెంకాయలు, లడ్డు ప్రసాదం, పులిహోర అమ్ముకొనుటకు తేది:06-02-2024 మంగళ వారం ఉ॥11-30గం॥లకు దేవస్థాన కార్యాలయం పోలేపల్లిలో వేలం నిర్వహించబడును.

వేలం వివరములు	కాలపరిమితి	డిపాజిట్ (డి.డి.) రూ.లు
బ్రహ్మోత్సవ టెంకాయలు అమ్ముకొనుటకు	తేది:29-02-2024 నుండి 15-03-2024 వరకు	రూ.80,000/-
ఒక సం॥ టెంకాయలు అమ్ముకొనుటకు	తేది:16-03-2024 నుండి వచ్చే సం॥ బ్రహ్మోత్సవం ముందు వారం వరకు	రూ.90,000/-
లడ్డు ప్రసాదం & పులిహోర	బ్రహ్మోత్సవం నుండి వచ్చే బ్రహ్మోత్సవం ముందు వారం వరకు	రూ.30,000/-

వేలం పాట దక్కించుకున్న వారు 75% డిపాజిట్ వెంటనే చెల్లించాలి. మిగతా వివరాలు దేవస్థానం వారిని సంప్రదించగలరు.

గ్రామ పెద్దల సహకారంతో.. సం/- మేనేజర్. సెల్: 9010729852

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.

NT-319429-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified 4 lines Advt Rs. 200/- Only (B/W) Additional Line 50/- Only

For Advertisement Enquiry Please Contact...

9182777641
9182777654
9182777794

ఆస్తిపన్నుపై స్పెషల్ డ్రైవ్

- అద్దె వసూలుకు ప్రత్యేక బృందాలు
- మొండి బకాయిదారులకు నోటీసులు జారీ
- ఇప్పటికి 41శాతం వసూలు

మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్యాలయం

మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 4 : ఆస్తి పన్ను వసూలు లక్ష్యాన్ని చేరుకునే దిశగా మహబూబ్‌నగర్ పురపాలికశాఖ అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వందశాతం వసూలుపై దృష్టి సారించారు. మొత్తం మహబూబ్‌నగర్ పురపాలికలో 49,884 ఇండ్లు, వాణిజ్య సముదాయాలు ఉన్నాయి. వీటి నుంచి రూ.29కోట్ల 76లక్షల 76వేల ఆస్తి పన్ను వసూలు కావాల్సి ఉంది. వీటిలో రూ.12కోట్ల 10లక్షల 48వేల ఆస్తిపన్ను వసూలు చేయగా, ఇంకా రూ.16కోట్ల 97లక్ష 28వేలు వసూలు చేయాల్సి ఉన్నది. దాదాపు 41.63శాతానికి పైగా ఆస్తిపన్ను వసూలు చేశారు. ఇప్పటికే ప్రత్యేక బృందాలు ఆస్తిపన్ను వసూలుపై దృష్టి సారించారు. పురపాలికశాఖ ఆస్తిపన్ను వసూలుపై ఇప్పటికే ప్రత్యేక బృందాలు వార్డుల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. మొండి బకాయిల జాబితాను రూపొందించి సెల్‌ఫోన్లకు సమాచారం పంపిస్తున్నారు. స్పందించని వారికి రెడ్ నోటీసులు జారీ చేస్తున్నారు. మొండి బకాయిదారుల పేర్లను వెబ్‌సైట్‌లో నమోదు చేస్తున్నారు. మార్చి 31వ తేదీలోగా వందశాతం పన్ను వసూలు చేసే దిశగా చర్యలు చేపడుతున్నారు. ప్రజలు సకాలంలో ఆస్తిపన్ను చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ అధికారులు కోరుతున్నారు.

మొండి బకాయిదారులకు నోటీసులు..

ఆస్తి పన్ను వసూలుపై ప్రత్యేక దృష్టి సారించాం. ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశాం. అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షణ చేపడుతున్నారు. మార్చి 31వ తేదీలోగా వంద శాతం ఆస్తి పన్ను వసూలు చేస్తాం. ప్రజలు సకాలంలో ఆస్తి పన్ను చెల్లించి పుర అభివృద్ధికి సహకరించాలి.

- ప్రదీప్‌కుమార్, మున్సిపల్ కమిషనర్, మహబూబ్‌నగర్

షీ టీమ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

నారాయణపేట, ఫిబ్రవరి 4 : మహిళలు, యువతులు ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్‌కు గురైతే షీటీం పోలీసులను సంప్రదించాలని ఎస్పీ యోగేష్‌గౌతమ్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని విద్యాసంస్థల్లో షీ టీమ్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. షీ టీమ్స్ ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తాయన్నారు. షీ టీమ్ ఫిర్యాదుల కోసం క్యూఆర్ కోడ్‌ను రద్దీ ప్రదేశాల్లో అతికించడం జరిగిందన్నారు. వేధింపులకు గురైనా, పోకిరీలు అవహేలనగా మాట్లాడినా షీ టీమ్ 8712670398 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.

మహిళ మృతి

గండీడ్, ఫిబ్రవరి 4 : అనుమానాస్పద స్థితిలో మహిళ మృతిచెందిన ఘటన మండలంలోని రంగారెడ్డిపల్లి సమీపంలో చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. మహ్మదాబాద్ మండలం వెంకట్‌రెడ్డిపల్లికి చెందిన అంజమ్మ (40) గండీడ్ మండలం రంగారెడ్డిపల్లి సమీపంలో సోమవారం శవమై కన్పించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వివరాలు సేకరించి అంజమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం మహబూబ్‌నగర్ దవాఖానకు తరలించారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

జడ్చర్ల, ఫిబ్రవరి 4 : జడ్చర్ల ఇందిరానగర్ కాలనీకి చెందిన నవీన్‌కుమార్ అనే వ్యక్తి ఆదివారం సాయంత్రం గొంతుకోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన చుట్టుపక్కల వారు పోలీసులకు సమాచారం ఇవ్వగా జడ్చర్ల ఏరియా దవాఖానకు చికిత్స నిమిత్తం తరలించారు. నవీన్‌కుమార్ తాగినమైకంలో తల్లి ఈదమ్మతో గొడవ పడి కొట్టడంతో తీవ్ర గాయాలు కాగా, స్థానికులు మహబూబ్‌నగర్ జిల్లా దవాఖానకు తరలించారు. తల్లి ప్రాణాపాయస్థితిలో ఉండడంతో అతను గొంతుకోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిసింది.

కేంద్ర బడ్జెట్‌తో ఒరిగేదేమీ లేదు

మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 4 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పూర్తిగా ప్రజలను మోసం చేసేలా ఉందని టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర బడ్జెట్‌లో శ్రీరామమందిరం నిర్మాణం గురించి ప్రస్తావించడం సరికాదన్నారు. రామమందిరం ఒక ట్రస్టీ ఆధ్వర్యంలో నిర్మాణం జరిగిందని, దాన్ని ఆర్థిక శాఖ మంత్రి ప్రసంగంలో రావడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బడ్జెట్‌లో 13శాతం ఆర్థిక పరమైన అభివృద్ధి పెరిగితే 42శాతానికి వ్యయం తగ్గిందన్నారు. అప్పర్‌బద్ర, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ప్రస్తావనే లేదన్నారు.

ఘనంగా స్నాతకోత్సవం

పాలమూరు, ఫిబ్రవరి 4 : మహబూబ్‌నగర్ నవోదయ ఫిజియోథెరఫీ కళాశాలలో ఆదివారం స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ రవీందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్లు నవీన్‌చంద్రగౌడ్, సాజిదా బేగం, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి కృషి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 4 : మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. యూనైటెడ్ ముస్లిం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తామన్నారు. కులమతాలకు అతీతంగా కలిసి మెలిసి ఉందామని పిలుపునిచ్చారు. అంతకుముందు అల్మాస్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. షాషాబ్‌గుట్ట దర్గా ఉర్సు వేడుకల్లో పాల్గొని చాదర్ స మర్పించారు. కార్యక్రమంలో దర్గా పీఠాధిపతి సయ్యద్ అబ్దుల్ రజాక్‌షాఖాద్రీ, రహీం, రహెమాన్ సోఫి, హలీంబాబర్, ఖలీద్‌నవీద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న యునైటెడ్ ముస్లిం ఆర్గనైజేషన్ నాయకులు

ప్రశాంతంగా గురుకుల ప్రవేశ పరీక్ష

దేవరకద్రలో పరీక్ష కేంద్రాన్ని పర్యవేక్షిస్తున్న ఫ్లారెన్స్‌రాణి

పాలమూరు, ఫిబ్రవరి 4 : మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఇంటర్ గురుకుల సీవోఈ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించారు. జిల్లాలోని బాలానగర్, దేవరకద్ర, రాంరెడ్డిగూడ రీజినల్ కో ఆర్డినేటర్ ఫ్లారెన్స్‌రాణి పర్యవేక్షించారు. పరీక్షకు జిల్లావ్యాప్తంగా 6,529 మంది విద్యార్థులకు గానూ 6,322 మంది హాజరైనట్లు తెలిపారు. ఇందులో 2,314మంది బాలురు, 4,008మంది బాలికలు ఉన్నట్లు తెలిపారు.

నారాయణపేటలో..

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 4 : 2024-25 విద్యా సంవత్సరంలో టీఎస్‌డబ్ల్యూఆర్ సీవోఈ కళాశాలల్లో ప్రథమ సంవత్సరంలో చేరేందుకు ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించారు. జిల్లాలోని మరికల్, ఊట్కూర్, నారాయణపేట, సింగారం చౌరస్తా వద్ద ఉన్న గురుకుల పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 1,813 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 1,766 మంది హాజరయ్యారు. 47 మంది విద్యార్థులు గైర్హాజరయినట్లు టీఎస్‌డబ్ల్యూఆర్ ఈఐఎస్ జిల్లా కోఆర్డినేటర్ దేవసేన తెలిపారు.

కాంగ్రెస్ హామీల అమలు అసాధ్యం

- ఎంపీ సీట్లకు లింకుపెట్టడం చేతగానితనానికి నిదర్శనం
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

సమావేశంలో మాట్లాడుతున్న బండి సంజయ్

మహబూబ్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 4 : కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అసాధ్యమని, ఇది అర్థమయ్యే ప్రజలను మభ్యపెడుతూ ఇప్పుడు, అప్పుడంటూ కాలం వెల్లదీస్తున్నారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన పార్లమెంట్ ప్రవాస్ యోజన కార్యక్రమానికి మాజీ మంత్రి డీకే అరుణ, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి, రాంచందర్‌రావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కృష్ణాజలాల కోసం నాడు బీజేపీ ఉద్యమాలు చేస్తే రేవంత్‌రెడ్డి ఎందుకు స్పందించలేదన్నారు. ప్రజలు ఆరు గ్యారెంటీలకు మోసపోయి ఓటేశారే తప్పా కాంగ్రెస్‌పై ఎలాంటి నమ్మకం లేదన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేసేది మరిచి 17 ఎంపీ స్థానాలు గెలిపిస్తేనే ఆరు గ్యారెంటీ లు అమలు చేస్తామని సిగ్గులేకుండా చెప్పడం సీఎంకు తగదన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే అవకాశమే లేనప్పుడు తెలంగాణలో ఎంపీ సీట్లు గెలిపిస్తే ఎలా అమలు సాధ్యమనేది ప్రజలు ఆలోచించాలన్నారు. ఇప్పటికే ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేసి మోసపోయారని, మరోసారి తప్పుచేయొద్దని బండి సంజయ్ కోరారు.

రైళ్ల రాకపోకలను పెంచాలి

ఊట్కూర్, ఫిబ్రవరి 4 : కృష్ణా బ్రిడ్జి మరమ్మతులు కొనసాగుతున్నందునా ప్రయాణికుల సౌకర్యార్థం కాచిగూడ నుంచి రాయిచూర్‌కు రైళ్ల రాకపోకలను పెంచాలని జక్లేర్ రైల్వేస్టేషన్ ఎస్‌సీసీ సభ్యులు మహవీర్, భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఇన్‌చార్జీకి ఎస్‌సీసీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. గుడెబల్లూర్, దేవసుగూర్ మధ్య ఉన్న కృష్ణా వంతెనపై మరమ్మతులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కాచిగూడ నుంచి రాయచూర్‌కు వయా జక్లేర్, మక్తల్ నుంచి ఉదయం, సాయంత్రం వేళల్లో రైళ్ల రాకపోకలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వెంకటేశ్, కృష్ణ, రఘు, అక్షయ్, లింగప్ప పాల్గొన్నారు.

క్యాన్సర్‌తో జాగ్రత్త పడుదాం

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), ఫిబ్రవరి 4 : మానవాళికి అత్యంత ప్రమాదకరమైన క్యాన్సర్ వ్యాధిని దరి చేరనియకుండా జాగ్రత్తలు పాటిస్తూ, క్యాన్సర్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేద్దామని వైద్యాధికారులు రాధిక, రఘువరన్ పేర్కొన్నారు. ఆదివారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కౌకుంట్ల మండలం పేరూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, అలాగే కౌకుంట్లలో క్యాన్సర్ వాధిపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి పలు సూచనలు చేశారు. ముందుగా స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకొని ముందు జాగ్రత్త పడుదామన్నారు. కార్యక్రమంలో వైద్యఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సైకి సన్మానం

మరికల్, ఫిబ్రవరి 4 : విధుల్లో చేరిన ఎస్సై మురళిని ఆదివారం బీఆర్ఎస్ నా యకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రవికుమార్, మాజీ సర్పంచ్ కస్ని గోవర్ధన్, ఎంపీటీసీ గోపాల్, నాయకులు సత్తార్, కమల్, శివకుమార్, రాము, నాగరాజు, మొగులయ్య, విజయ్ పాల్గొన్నారు.

ప్రజాసేవతోనే జన్మ ధన్యం

నవాబ్‌పేట : అమ్మాపూర్ సర్పంచ్ సత్యంను సన్మానిస్తున్న రైతులు

దేవరకద్ర, ఫిబ్రవరి 4 : ప్రజాలకు సేవ చేయడంతోనే నాయకుల జన్మదన్యమవుతుందని ఎంపీపీ రమాశ్రీకాంత్‌యాదవ్ అన్నారు. సర్పంచుల పదవీకాలం ముగియడంతో ఆదివారం మండలంలోని వెంకటాయపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పాకవర్గానికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేండ్లుగ చేసిన అభివృద్ధిపై చర్చించారు. కార్యక్రమంలో దేవరకద్ర సహకార సంఘం అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, సర్పంచులు ఆంజనేయులు, రాజు, రంగన్న పాల్గొన్నారు.

ఊట్కూర్‌లో..

ఊట్కూర్, ఫిబ్రవరి 4 : స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్యదర్శి సుమలత అధ్యక్షతన మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, వార్డు సభ్యులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అరవింద్‌కుమార్, ఎంపీటీసీ హన్మంతు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కేసీఆర్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రా మ్మోహన్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసినట్లు తెలిపారు.

అమ్మాపూర్‌లో..

నవాబ్‌పేట, ఫిబ్రవరి 4 : మండలంలోని అమ్మాపూర్ మాజీ సర్పంచ్ సత్యంను గ్రామస్తులు ఆదివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణగౌడ్, నగేశ్, గౌతమ్‌రాజ్‌గౌడ్, సురేశ్, గణేశ్‌గౌడ్, బుచ్చిలింగం, మహేందర్‌చారి, వెంకట్, రఘు, కృష్ణయ్య, మధుచరణ్ పాల్గొన్నారు.

మహ్మదాబాద్‌లో..

మహ్మదాబాద్, ఫిబ్రవరి 4 : ఉమ్మడి మండలంలో పనిచేసిన గిరిజన సర్పంచులను ఆదివారం గోర్ సిక్వాడీ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు నీలేశ్‌నాయక్, రమేశ్‌నాయక్, బాలాజీ, రవీందర్‌నాయక్, గీతాబాయి, బామినిబాయి, శ్రీలత, ఎంపీటీసీ లక్ష్మీబాయి, మాజీ ఎంపీపీ శాంతిరంగ్యా పాల్గొన్నారు.

మహ్మదాబాద్ : గిరిజన మాజీ సర్పంచులను సన్మానిస్తున్న గోర్ సిక్వాడీ కమిటీ నాయకులు

నేడు ఉపాధి పనులపై ప్రజావేదిక

గండీడ్, ఫిబ్రవరి 4 : మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 15వ విడుత సామాజిక తనిఖీ ప్రజావేదికను సోమవారం మండల కేంద్రంలో అభివృద్ధి కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శంకర్‌నాయక్ ఆదివారం తెలిపారు. 1 ఏప్రిల్ 2022 నుంచి 31 మార్చి 2023 వరకు చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ బృందాలు అందించిన నివేదికల మేరకు సోమవారం ప్రజావేదికను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలపై సమావేశం

మరికల్, ఫిబ్రవరి 4 : పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండడంతో నియోజకవర్గంలోని కార్యకర్తలతో నారాయణపేటలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహిస్తున్న మండలాధ్యక్షుడు తిరుపతయ్య, కార్యదర్శి కృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సమావేశానికి ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి హాజరవుతారన్నారు. సమావేశానికి కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

గురుకుల పాఠశాలను దామరగిద్దకు మార్చాలి

దామరగిద్ద, ఫిబ్రవరి 4 : మండలానికి మంజూరైన గురుకుల పాఠశాలను తిరిగి దామరగిద్దకు మార్చాలని మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు హన్మంతు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీవోఈ పరీక్ష కోసం ధన్వాడకు చెందిన కొందరు విద్యార్థులకు దామరగిద్ద పాఠశాలలో పరీక్ష కేంద్రమని కేటాయించడంతో ఇక్కడికి చేరుకోగా, నారాయణపేట జిల్లా కేంద్రంలో పాఠశాల నిర్వహిస్తున్నారని తెలిసి అప్పటికప్పుడు తిరిగి అక్కడికి వెళ్లారన్నారు. అధికారులు స్పందించి గురుకుల పాఠశాలను దామరగిద్దలో నిర్వహించాలని కోరారు.

7న సైన్స్‌పై మండల స్థాయి పోటీలు

నారాయణపేట రూరల్, ఫిబ్రవరి 4 : నేషనల్ సైన్స్ డేను పురస్కరించుకొని ఈనెల 7వ తేదీన విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్లు డీఈవో అబ్దుల్‌ఘని తెలిపారు. రాష్ట్ర కౌన్సిల్ ఆఫ్ టెక్నాలజీ, ఎన్విరాల్‌మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్, రిసర్చ్ సంయుక్త ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. వ్యర్థాలు, ఎలక్ట్రిక్ వస్తువుల వినియోగం తగ్గించడం, ఆరోగ్యకరమైన అలవాట్లు పాటించడం, సుస్థిరాభివృద్ధి ఇచ్చే ఆహారపు అలవాట్లు, ప్లాస్టిక్ వినియోగం వద్దు, నీటి పరిరక్షణ, శక్తినిచ్చే వనరులు కాపాడడం అనే అంశాలపై బొమ్మలు గీయడం, పద్యాలు, పాటలు, వకృత్వ పోటీలు నిర్వహిస్తారన్నారు. ప్రతి అంశం నుంచి ప్రథమ స్థానంలో నిలిచిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 9న జిల్లాస్థాయి పోటీలు ఉంటాయన్నారు. ఇతర వివరాలకు సైన్స్ అధికారి భాను ప్రకాశ్ 9440167947 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

ప్రాజెక్టుల అప్పగింతపై స్పష్టతనివ్వాలి

నారాయణపేట, ఫిబ్రవరి 4 : కృష్ణా నది ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించినట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో ప్రభుత్వం, అధికారులు తలోమాట చెబుతూ ప్రజలను గందరగోళానికి గురిచేయడం సరికాదని, స్పష్టత ఇవ్వాల్సిన అవసరమున్నదని సామాజిక కార్యకర్త శ్రీనివాస్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. పాలమూరు జిల్లాలో న్యాయ యాత్ర చేపడుతున్న వంశీచంద్‌రెడ్డి కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగిస్తున్నారా లేదా అన్న విషయంపై ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. కేంద్రానికి అప్పగిస్తే తెలంగాణకు నీరు అవసరమున్నప్పుడు తూములు తెరిచెందుకు తాళం కోసం ఢిల్లీకి వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొంటాయన్నారు. ప్రాజెక్టుల అప్పగింతతో రైతులకు తీవ్రనష్టం జరుగుతుందన్నారు. అదేవిధంగా హైదరాబాద్ నగరానికి తాగునీటి ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. నీటి పంపిణీ జరుగకుండా కేంద్రానికి ప్రాజెక్టులు అప్పగించడమంటే తెలంగాణ ప్రజల హక్కులు కాలరాయడమేనన్నారు.

యువకుడు అదృశ్యం

మహ్మదాబాద్, ఫిబ్రవరి 4 : యువకుడు అదృశ్యమైన ఘటన మండలంలోని చిన్నావార్వల్‌లో చోటుచేసుకున్నది. ఎస్సై సురేశ్ కథనం ప్రకారం మండలంలోని చిన్నవార్వాల్‌కు చెందిన చాకలి సతీశ్ హైదరాబాద్‌లోని హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్నాడు. సంక్రాంతి పండుగకు చిన్నవార్వాల్‌కు వచ్చాడు. జనవరి 19న హైదరాబాద్ హాస్టల్‌కి వెళ్తున్నానని చెప్పి వెళ్లాడు. ఫిబ్రవరి 2వ తేదీన మొబైల్ నుంచి తనకు జీవితంపై విరక్తి కలిగిందని చెప్పి అక్కకు మెసేజ్ పెట్టాడు. సతీష్ ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు ఎక్కడ వెతికినా లభించలేదు. ఆదివారం మహ్మదాబాద్ పోలీస్‌స్టేషన్‌లో తండ్రి రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.